RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 126 పేజీలు: 08 సోమవారం20అక్టోబర్2025




## 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా
# పోటీకి ఛాన్స్

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యేగా పోటీ చేసే వారికి వయో పరిమితిని 25 నుంచి 21 ఏళ్ల తగ్గించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఇందుకు సంబంధించి రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సంస్మరణ కమిటీ చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ కి ఈ సందర్భంగా సద్భావనా అవార్డును బహూకరించి సత్కరించారు. దేశ పరిపాలనా యంత్రాంగంలో 21 ఏళ్లకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా కీలక పాత్ర పోషిస్తున్నప్పుడు అసెంబ్లీకి పోటీ చేసే వయసును 21 ఏళ్లకు ఎందుకు తగ్గించరాదని ప్రశ్నించారు.




# దీపావళి వేడుకలకు దూరం



ప్రజా గొంతుక డెస్క్ దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని పార్టీ నేతలకు హీరో, టీవీకే అధ్యక్షుడు విజయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో కరూర్ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని తమ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు.



# బాబా మఠాన్ని కూల్చకండి

ప్రజా గొంతుక డెస్క్ బంజారాల ఆరాధ్య దైవం అయిన హాథీరాం బాబా మఠాన్ని కూల్చకుండా.. మఠాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మఠంలో దక్షిణ భారత సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా కవిత ప్రస్తావించారు. ఈ దిశలో తెలంగాణ జాగృతి తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. తిరుమలకి వచ్చే బంజారా భక్తుల కోసం ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు



## క్యాన్సర్, డయాబెటిస్ రోగులకు శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ దేశం తన మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిథ్రోమైసిన్‌ను అభివృద్ధి చేసింది. ఇది ప్రాణాంతక శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో అత్యంత ప్రభావవంతమైనదని నిపుణులు చెబుతున్నారు.ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు, మధుమేహం ఉన్నవారికి ఆశాకిరణంగా మారుతుందని తెలిపారు. ఈ యాంటీబయాటిక్ పూర్తిగా భారతదేశంలోనే రూపొంది, అభివృద్ధి అయి, క్లినికల్‌గా పరీక్షించబడిందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఔషధ రంగంలో భారతదేశాన్ని స్వావలంబన చేయడంలో ఇది ఒక ప్రధాన అడుగని అన్నారు.




## కమీషన్ల కోసం మంత్రుల కొట్లాట

ప్రజా గొంతుక డెస్క్ కాంట్రాక్టులు, బిల్లులు మొదలుకొని అన్ని పనుల్లో కమీషన్ల కోసమే మంత్రులు కొట్లాడు కుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు వచ్చినా సమాధానం చెప్పాల్సిన మంత్రులు, ముఖ్యమంత్రి దాట వేత ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ఎయిర్ పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వే రద్దు చేసి హైదరాబాద్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు నీళ్లు చల్లిందన్నారు. ఫ్యూచర్ సిటీలో ఉన్న తన సొంత భూముల కోసం సీఎం రేవంత్ ప్రజల సొమ్మును అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు



## ప్రతి రాష్ట్రంలో బీఎస్పీ ఒంటరిగానే పోటీ

ప్రజా గొంతుక డెస్క్ బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జాతీయాధ్యక్షురాలు మాయావతి ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లక్నోలో ఆదివారం(అక్టోబర్ 19) నాడు పార్టీ నాయకులతో ఆమె నిర్వహించిన కీలక సమావేశంలో మాట్లాడుతూ..ఇకపై ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కీలక సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, కేరళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందరభంగా మాయావతి పార్టీ నాయకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి నుంచి బీఎస్పీ ప్రతి రాష్ట్రంలోనూ ఓ కూటమిలో చేరకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం20అక్టోబర్2025

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన చెట్టు..
# ఒక్కటి పెంచితే లైఫ్ సెట్టు..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రపంచవ్యాప్తంగా వేల రకాల చెట్లు ఉన్నాయి, కానీ వాటిలో, అగర్వుడ్ అనే చెట్టు అత్యంత అరుదైన, ఖరీదైన చెట్లలో ఒకటిగా పిలువబడుతుంది.ఈ చెట్టు కిలోగ్రాముకు రూ. 2 లక్షల నుండి రూ. 73 లక్షల వరకు అమ్ముడవుతోంది. ఇది బంగారం కంటే ఖరీదైనదని చెబుతారు. అగర్వుడ్‌ను చెట్ల దేవుడు అని కూడా పిలుస్తారు.అగర్వుడ్ అనేది ప్రధానంగా ఈశాన్య భారతదేశంలో కనిపించే చెట్టు. ఈ చెట్టు సాగు విస్తృతంగా ఉంది, ముఖ్యంగా త్రిపుర రాజధాని అగర్తలాలో. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ ప్రాంతంలో కూడా దీనిని సాగు చేస్తున్నారు.నర్సీల నుంచి మనం ఈ మొక్కను కొనుగోలు చేయవచ్చు. ఇవి ఆర్థికంగా చాలా లాభదాయకమైన మొక్క కాబట్టి, ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు ఈ చెట్టును ఎలా సాగు చేయాలో రైతులకు శిక్షణ ఇస్తున్నాయి.అగర్వుడ్ చెట్టులోని అత్యంత విలువైన భాగం దాని రెసిన్. చెట్టుకు ఇన్ఫెక్షన్ సోకిన తర్వాత ఈ చెట్టులో రెసిన్ ఉత్పత్తి అవుతుంది. శాస్త్రవేత్తల ప్రకారం, చెట్టుకు దాదాపు 8 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత, దానికి ఒక ఇన్ఫెక్షన్ లేదా పరాన్నజీవి ఏర్పడుతుంది. దీని ఫలితంగా చెట్టు లోపల నల్లటి, ఘనమైన రెసిన్ ఏర్పడుతుంది. ఈ రెసిన్ ఎంతో సువాసనను వెదజల్లుతుంది. ఇది ఈ చెట్టు ధరను అసాధారణ స్థాయికి పెంచుతుంది.అగర్వుడ్ ధర దాని నాణ్యత, రెసిన్ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. మంచి నాణ్యత గల అగర్వుడ్ రెసిన్ మార్కెట్లో రూ. 73 లక్షల వరకు ధర పలుకుతుంది. రైతులు ఈ చెట్టు నుండి లక్షల రూపాయలు సంపాదిస్తారు. రైతు జీవితాన్ని మార్చడానికి ఒకే చెట్టు సరిపోతుందని చెబుతారు. చెట్టు నుండి రెసిన్ బయటకు వచ్చే సమయంలో వ్యాపారులు ముందుగానే మొక్కలను బుక్ చేసుకుంటారు.అగర్వుడ్ ధర దాని నాణ్యత, రెసిన్ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. మంచి నాణ్యత గల అగర్వుడ్ రెసిన్ మార్కెట్లో రూ. 73 లక్షల వరకు ధర పలుకుతుంది. రైతులు ఈ చెట్టు నుండి లక్షల రూపాయలు సంపాదిస్తారు. రైతు జీవితాన్ని మార్చడానికి ఒకే చెట్టు సరిపోతుందని చెబుతారు. చెట్టు నుండి రెసిన్ బయటకు వచ్చే సమయంలో వ్యాపారులు ముందుగానే మొక్కలను బుక్ చేసుకుంటారు.అగర్వుడ్ చెట్టు సుగంధ ద్రవ్యాలు, ధూపం, ఫర్నిచర్ తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని రెసిన్ సువాసనలను తయారు చేయడానికి ఉపయోస్తారు. అగర్వుడ్ నుండి తయారైన పరిమళ ద్రవ్యాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమండ్ ఉంది. అదనంగా, దీని కలపను విలువైన ఫర్నిచర్ తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఈ కారణాలన్నింటికీ, అగర్వుడ్ చెట్టు ప్రపంచంలోని అత్యంత ఖరీదైన చెట్లలో మొదటి స్థానంలో ఉంది.అగర్వుడ్ చెట్టు సుగంధ ద్రవ్యాలు, ధూపం, ఫర్నిచర్ తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని రెసిన్ సువాసనలను తయారు చేయడానికి ఉపయోస్తారు. అగర్వుడ్ నుండి తయారైన పరిమళ ద్రవ్యాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమండ్ ఉంది. అదనంగా, దీని కలపను విలువైన ఫర్నిచర్ తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఈ కారణాలన్నింటికీ, అగర్వుడ్ చెట్టు ప్రపంచంలోని అత్యంత ఖరీదైన చెట్లలో మొదటి స్థానంలో ఉంది.అగర్వుడ్ ధర దాని నాణ్యత, రెసిన్ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. మంచి నాణ్యత గల అగర్వుడ్ రెసిన్ మార్కెట్లో రూ. 73 లక్షల వరకు ధర పలుకుతుంది. రైతులు ఈ చెట్టు నుండి లక్షల రూపాయలు సంపాదిస్తారు. రైతు జీవితాన్ని మార్చడానికి ఒకే చెట్టు సరిపోతుందని చెబుతారు. చెట్టు నుండి రెసిన్ బయటకు వచ్చే సమయంలో వ్యాపారులు ముందుగానే మొక్కలను బుక్ చేసుకుంటారు.అగర్వుడ్ చెట్టు సుగంధ ద్రవ్యాలు, ధూపం, ఫర్నిచర్ తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని రెసిన్ సువాసనలను తయారు చేయడానికి ఉపయోస్తారు. అగర్వుడ్ నుండి తయారైన పరిమళ ద్రవ్యాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమండ్ ఉంది. అదనంగా, దీని కలపను విలువైన ఫర్నిచర్ తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఈ కారణాలన్నింటికీ, అగర్వుడ్ చెట్టు ప్రపంచంలోని అత్యంత ఖరీదైన చెట్లలో మొదటి స్థానంలో ఉంది.



## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ హెడ్
### కానిస్టేబుల్ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆవుల దేవేందర్ కుమారుడు ఆవుల వినయ్ కుమార్ గ్రూప్-2లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా నియామకం పొందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయం జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, సచివాలయం హైదరాబాద్‌లో ఆయనకు పోస్టింగ్ లభించింది. శనివారం వినయ్ కుమార్ అధికారిక నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది వినయ్ కుమార్‌ను అభినందించారు. ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,, "హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం పొందడం పోలీస్ శాఖకు గర్వకారణం. విధి నిర్వహణలో తల్లిదండ్రులు ఎదుర్కొనే ఒత్తిళ్ల మధ్య పిల్లలు ఇంతటి స్థాయిలో చదువుకుని విజయాన్ని సాధించడం ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. పిల్లలు ఉన్నత విద్యలో రాణించేందుకు తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని, అలాంటి విజయాలు ప్రతి కుటుంబానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆవుల దేవేందర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, వినయ్ కుమార్ భవిష్యత్తు కార్యక్రమాలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

### హైదరాబాదులోతెదేపా సిలివేరు కాశీనాథ్ నీ
## మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు తెదేపా కార్యకర్తలు.







(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మునుగోడు . శ్రీశైలం దేవస్థానం కి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సిలువేరు కాశీనాథ్ గారిని టెంపుల్ డైరెక్టర్ గా ప్రకటించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సిలివేరు కాశీనాథ్ మాట్లాడుతూ, నా ఆయంలో మునుగోడు నియోజకవర్గంలోతెలుగుదేశం పార్టీ తరపున,జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు ,సింగిల్ విండో చైర్మన్లు, వార్డ్ మెంబర్లతో సహా మునుగోడు నియోజకవర్గం లో అత్యధిక స్థానంలో తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.రాబోయే స్థానిక ఎలక్షన్లో మునుగోడు నియోజకవర్గం లో ఒకసారి మీటింగ్ పెడతానని చెప్పడం జరిగింది.జడ్పిటిసి ,ఎంపీటీసీ, సర్పంచ్ పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, టి ఎన్ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కందగట్ల మురళి, జయేందర్, రాష్ట్ర తెలుగు యువత మాజీ రాష్ట్ర నాయకులు ముద్దం శ్రీనివాస్, మర్రిగూడ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మహేశ్వరం నియోజకవర్గ ఆర్కే పురండివిజన్ అధ్యక్షులు బొడ్డు నరసింహ యాదవ్, నాంపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ - వికాస్ తరంగణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీలో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించగా.. కొత్త కాలనీ, అశోక్ నగర్ కాలనీ పరిసర ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. రాజశేఖర్ పిల్లల వైద్య నిపుణులు – డాక్టర్ అక్కినేని లోకేష్ జనరల్ వైద్య నిపుణులు – డాక్టర్ శ్రీక్రాంతి మహిళా వైద్య నిపుణులు – డాక్టర్ తేజస్విని జనరల్ వైద్య నిపుణులు తదితర వైద్య నిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల పారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, వికాస తరంగణి అధ్యక్షులు వెంకటాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు వికాస తరంగణి సభ్యులు పాల్గొని వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందజేశారు.

### పాదయాత్రగా శబరిమలై కి బయలుదేరిన
## స్వాములకి.. శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గుల నవీన్‌కుమార్



బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు బూరుగుల నవీన్ కుమార్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నవీన్ కుమార్, మాట్లాడుతూ.... గ్రామంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాముల పడిపూజ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ కుమార్ అనంతరం అయ్యప్ప స్వాములు మాల ధరించిన స్వాములు పాదయాత్ర నా పెద్దపులి నాగారం నుండి శబరిమలై యాత్రకు బయలుదేరడం జరిగింది.. యాత్రకు బయలుదేరిన స్వాములల్లో.. అమీర్పేట రవి స్వామి, ఆయాల సాయి సందీప్, సాయి, శ్రీను, స్వాములు పాదయాత్రగా బయలుదేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## దీపావళిని ఆనందంగాజరుపుకోండి



టిపిసిసి మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యం.రాజీవ్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రాష్ట్ర ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని టిపిసిసి డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యం.రాజీవ్ ఆకాంక్షించారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక ఈ దీపావళి అని పేర్కొన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. బాణాసంచా కాల్చేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రాష్ట్ర ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు చేకూరాలని, ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని డాక్టర్ యం.రాజీవ్ ఆకాంక్షించారు.

## మానవత్వం చాటుకున్న వడ్డేపల్లి సూరి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన గొల్ల లక్ష్మీదేవి ఆదివారం లోబీపీ వచ్చి అనారోగ్యంతో బాధపడుతూ..నిస్సహాయ స్థితిలో ఉండగా చలించిన వడ్డేపల్లి మున్సిపా లిటీ బి ఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి సూరి 108కు సమాచారం అందించి మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మానవత్వం చాటు కున్నారు.ఇది గమనించిన చుట్టు పక్కల ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేసి సంతో షించారు.

## టీపీసీసీకార్యదర్శిపలుకుటుంబాలకు ఆర్థిక సహాయం . జి సి ఆర్







ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ ఇస్రోజీవాడి గ్రామం లో అనారోగ్యం తో మరణించిన కుటుంబ లకు ఆర్థిక సహాయం అధించి నేను వున్నా మన కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుంది అని ధర్యం నింపిన మన యువ నాయకుడు మరో సారి నేను వున్నా అని డైర్యం నింపినారు మన టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన సొంత నీధులతో షరీఫ్ కి ఎలక్ట్రికల్ బండి సుమారు 80000 రూపాయలు బండి బుక్ చేయడం జరిగింది అలాగే 10000 ఆర్థిక సహాయం చేయడం

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జంగా రాఘవరెడ్డిని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలి





– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ ఎక్స్ ప్రెసిడెంట్ బొమ్మనేని మహేందర్ రెడ్డి– ఏఐసీసీ అబ్జర్వర్ నవ జ్యోతి పట్నాయక్ ను కాంగ్రెస్ కార్యకర్తలు కోరారుప్రజా గొంతుక న్యూస్ కాజీపేట మండల ప్రతినిధి:తెలంగాణ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జంగా అభిమానులు ఏఐసీసీ అబ్జర్వర్ నవ జ్యోతి పట్నాయక్‌ను కోరారు.కాజీపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 63వ డివిజన్‌కు చెందిన బొమ్మనేని మహేందర్ రెడ్డి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అబ్జర్వర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బొమ్మనేని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,జంగా రాఘవరెడ్డి గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఉన్న సమయంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.అలాగే, 2016లో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో జంగా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు 2018లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీద 90,800 ఓట్లు సాధించడం ద్వారా ప్రజల మద్దతు పొందారని వివరించారు.తర్వాత పార్టీ నాయకత్వం ఆయనను జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించిందని, ఆ పదవిలో ఉన్నప్పుడు జనగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన సొంత ఖర్చులతో కృషి చేశారని తెలిపారు....2021లో జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాజీపేటలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించడంలో కూడా ఆయన కృషి ముఖ్యమని, అలాగే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థికి మద్దతుగా పనిచేసి పార్టీ విజయానికి బాటలు వేసారని పేర్కొన్నారు.

బొమ్మనేని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, “జంగా రాఘవరెడ్డి గారి కృషి, నిబద్ధతను దృష్టిలో ఉంచుకొని ఆయన్ని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కాంగ్రెస్ కార్యకర్తలు, జంగా అభిమానులు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు ఏకగ్రీవంగా కోరుతున్నారు” అని తెలిపారు.

# పేద ప్రజలకు ఆపద్బాంధవుడు మహేష్ గుప్త..




ప్రజాగొంతుక//నర్సాపూర్//శివం పేట//అక్టోబర్19// మెదక్ జిల్లా శివం పేట మండల మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్త కుటుంబ నేపథ్యం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తత్వం.వారి తాత పబ్బ అంజయ్య గత వంద సంవత్సరాల క్రితం కరువు ,కాటకాలు వచ్చినప్పుడు మండలంలోని ప్రజలను అక్కున చేర్చుకుని ఆదుకున్నాడనీ ప్రజల ప్రగాఢ విశ్వాసం..నేడు వాళ్ళ తాత ఆశయాలను అందిపుచ్చుకొని మాజీ శివం పేట జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త ప్రజాసేవకు అంకితమయ్యారు.అన్నా అంటే నేనున్నా అంటూ ప్రజలవద్దకు వెళ్ళి వాళ్ళ సమస్యలను పరిస్కరిస్తున్నాడు.తన సొంత నిధులతో మండలంలో ఉన్న 37 గ్రామాలలో త్రాగునీటి సమస్య తీర్చారు.అలాగే బోరుబావిలో నీరు రావడం లేదు బోరు వేయించండి అంటే గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చడానికి 46 బోర్లు వేయించాడు.వీధి దీపాలు లేని చాలా గ్రామాలలో ,తండాలో వీధి దీపాలు అమర్చడం జరిగింది.సుమారు 20 మంది పేద విద్యార్థులకు పై చదువులకోసం ఆర్థిక సహాయం అందించారు.గ్రామాలలో అనారోగ్యంతో మరణించిన,ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు నేనున్నా అంటూ బరోసా కల్పించి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు అండగా ఉంటున్నాడు.ఇప్పటివరకు ప్రమాదంలో మరణించిన, 420 మందికి అదేవిధంగా గాయపడిన 300 మందికి నేనున్నా అంటూ బరోసా కల్పించారు.నర్సాపూర్ నియోజకవరగంలోని గోడ సున్నాలు వేసే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించారు.కరోనా సమయంలో విద్యార్థినులకు ఆన్లైన్ క్లాస్ లు వినడానికి స్మార్ట్ ఫోన్లు అందజేశారు.114మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందించడం జరిగింది.శివం పేట మండల కేంద్రంలో నెలకొల్పబడిన శ్రీ శ్రీ బాగలా ముఖి అమ్మవారి ఆలయనిర్మాణం గురించి కోట్ల విలువ చేసే భూమి 20గుంటలు గుడికి అందజేశారు. ఈ విధంగా మండలం లో నే కాకుండా ఆయన దగ్గరకు వెళ్లి అన్నా నాకు ఈ సమస్య ఉంది అంటే వారికి తనవంతు సహాయం అందిస్తూ పేదప్రజల గుండెల్లో గుడికట్టుకున్న ఆపద్భాందవుడయ్యాడు.

# మునుగోడు రూపురేఖలు మారుస్తా...
# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లామునుగోడు నియోజకవర్గంలోని పేదరికంతో బాధపడుతూ చదవలేని విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ మునుగోడు నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ సహకారంతో మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కోటి యాభై లక్షల రూపాయలతో మౌలిక వసతుల సౌకర్యాలు నిర్మించారు. ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మితో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం కోసం నగదు బహుమతులు అందజేశామని తెలిపారు. విద్యతో పాటు వైద్యంలో కూడా నిరుపేదలకు ఫౌండేషన్ తరపున అండగా ఉంటామని కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విడతలవారీగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా సుశీలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. విద్యతోటే భవిష్యత్తు విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటవుతుందని కోమటిరెడ్డి లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు మంచి పౌష్టికమైన ఆహారం అందించాలని ఎస్ ఓ జ్యోతికి సూచించారు. ఒత్తిడి లేని విద్యను నేర్పించాలన్నారు. విద్యార్థికి అతి ముఖ్యమైనది క్రమశిక్షణ అని దాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల చదువును గమనించాలన్నారు. ముఖ్యంగా యూత్ మాదకద్రవ్యాలు, డ్రగ్స్ బారిన పడకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మంచి స్నేహితులను ఎన్నుకోవాలని చెడు సావాసానికి దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఆండ్రాయిడ్ మొబైల్లను దూరంగా ఉంచాలన్నారు. హాస్టల్ విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనించాలని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. బాలికల ఆరోగ్యం పై శ్రద్ధ ఉండాలన్నారు. వారానికి ఒకరోజు ప్రభుత్వ మెడికల్ వైద్యులు హాస్టల్ ను సందర్శించాలన్నారు. కస్తూర్బా పాఠశాల నాన్ టీచింగ్ ఉపాధ్యాయులకు తక్కువ వేతనాలు ఉన్న కారణంగా ప్రభుత్వం దృష్టికి పోతానని అన్నారు. అప్పటివరకు 14 మంది టీచర్లకు 5000 చొప్పున 70 వేల రూపాయలు ఫౌండేషన్ నుంచి అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఢిల్లీ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి త్వరితగతిన నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీరును అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఎంపీడీవో మున్నయ్య, ఎంఈఓ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య, రాపోల్ గిరి,మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్,పులిమామిడి నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, జమ్ముల వెంకటేష్ , వెంకటంపేట బాలయ్య, రేణుక వెంకన్న, నక్క తిరుపతయ్య, మేతరి శంకర్ ,సిరిపంగి శ్రీనివాస్, సివిల్ఇంజనీర్ శివాజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళిని ఆనందంగా జరుపుకోండి యువ నేత దశరథం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- రాష్ట్ర ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని యువ నేత దశరథం ఆకాంక్షించారు. ఆదివారం ఆయన నివాసంలో అల్లుడు మణి ధ్రువన్ తేజ్, మణి వరుణ్ తేజ్‌లతో కలిసి బాణాసంచా కాల్చి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని పేర్కొన్నారు.ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. బాణాసంచా కాల్చేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం చేకూరాలని, ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని యువ నేత దశరథం ఆకాంక్షించారు.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తుక్కుగూడ




డెంటల్ ఆస్పత్రిని ప్రారంభించిన కిచ్చెన్న (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శోభా డెంటల్ %డ% ఇంప్లాంట్ సెంటర్ ను ప్రారంభించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.చిరుతిండ్లు, చాకెట్లతో చిన్నారులకు దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని... వాటిపై అవగాహన కల్పించాలని దంత వైద్యులకు సూచించారు.ఫ్యూచర్ సిటీ సహా ఓఆర్ఆర్, ఫ్యాబ్ సిటీ వల్ల తుక్కుగూడ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కేఎల్ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 19) పాపన్నపేట మండల ప్రజలకుప్రశాంత్ రెడ్డి దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పిల్లలు పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో అందరికీ శు భం చేకూరాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.




# ఎమ్మెల్యే కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ ను ఆదివారం కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మలిదశ సీనియర్ ఉద్యమనాయకులు సంపత్ మాధవరెడ్డి, సూదగాని వెంకటేష్ గౌడ్ లు.ఈ సందర్బంగా వివేకానంద గౌడ్ వారికి తిరిగి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి ధన్యవాదాలు తెలియజేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరగబోతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థిని మాగంటి సునీత గోపినాథ్ గెలుపుకోసం కృషిచేయాలని తెలియజేసారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 20 అక్టోబర్ 2025

# పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే: లక్ష్మారెడ్డి



బీసీల రిజర్వేషన్లపై బీజేపీ నేతలను నిలదీయండి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పిస్తాం: కేఎల్ఆర్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే... ఢిల్లీ బీజేపీ నాయకత్వం అడ్డుకుంటుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈరోజు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో లేమూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని... కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే... బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో బీజేపీ నాయకులు తిరిగితే బీసీ రిజర్వేషన్లపై నిలదీయాలని లక్ష్మారెడ్డి ఆయా సంఘాలను కోరారు. కందుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, గులివి పద్మా జంగయ్య, ఢిల్లీ శ్రీధర్ ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు బీఆర్ఎస్ నాయకులు. బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు డప్పు పోచయ్య, యాచారం జంగయ్య, ముచ్చర్ల శ్యామ్ కుమార్, గంగరి గణేష్, చిన్నగల యాదగిరి, మంచాల ప్రశాంత్ సహా కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ప్రభాకర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు దారుల కోసం ఉచిత ల్యాబ్ పరీక్షలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో లేబర్ కార్డు కలిగిన వారికి సిఎస్సి (కామన్ సర్వీస్ సెంటర్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య ల్యాబ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కార్మికులు పాల్గొన్నారు. రక్తం, మూత్రం, థైరాయిడ్, షుగర్‌తో పాటు 40 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని సిఎస్సి ల్యాబ్ నిర్వాహకుడు నౌండ్ల రాకేష్ తెలిపారు. ఈ పరీక్షలు లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాయని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ పథకాల ద్వారా సద్వినియోగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

## నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన..

# చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నూతనంగా ఎన్నికైన రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లి కార్యవర్గ సభ్యులకు ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఎన్ఎస్ భవన్ పాత రామకృష్ణ టాకీస్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కొట్టే సదానందం, జనార్ధన్ రావు, కె. శెట్టి వేణు, కిషన్ రెడ్డి, మహేందర్, అక్కపాక తిరుపతి, ఎల్లంకి మారుతి, వీరేశ్వర రావు, లింగారావు, రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు వేముల రామ్మూర్తి, బాలకిషన్, జకోటియా మాతంగి శ్రీనివాస్, మడిపల్లి శంకర్, సామ్ రెడ్డి, ఎల్లంకి ప్రకాష్, నరేంద్ర చారి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో ఎల్కంటి వినోద్ కుమార్ ముదిరాజ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 19 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎల్కంటి వినోద్ కుమార్ ముదిరాజ్, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న యువ నాయకుడిగా, చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ గ్రామ, మండల వ్యాప్తంగా, నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడుగా పేరు ప్రఖ్యాతలు పొందడం జరిగింది. గ్రామ సమస్యలను తీర్చడంలో, పేదవారికి సహాయం అందించడంలో వినోద్ కుమార్ ముందుంటాడు. పార్టీ ఆదేశిస్తే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, పార్టీలకు అతీతంగా, గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదుగుతూ, గ్రామ ప్రజలకు సేవ చేయడానికి దృఢ్యంతో, విద్యాభ్యాసం ముగించి, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, గ్రామంలో పార్టీని బలోపేతం చేయడం జరుగుతుంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి దిశగా ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సాఫిక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.

# ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతం గౌడ్



ప్రజాగొంతుక /కేసముద్రం/ అక్టోబర్ /19తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం మండలానికి చెందిన శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఎన్నికైనట్లు ట్రస్మా రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కేసముద్రం మండలం తిమ్మంపేట లోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ఆవరణలో ఆదివారం ట్రస్మా మహబూబాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది సమావేశంలో ట్రస్మా 2025–27 సంవత్సరాలకు గాను జిల్లా కమిటీని ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా వక్కంతుల అప్పారావు బ్రిలియంట్ హై స్కూల్ దోర్నకల్ కోశాధికారిగా కేతిరెడ్డి నరేష్ రెడ్డి అభ్యాస స్కూల్ తొర్రూర్, లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నా ప్రతి కరస్పాండెంట్ మిత్రునికి, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు రాబోవు రెండు సంవత్సరాలలో ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ ప్రధాన కార్యదర్శి రమేష్ రావు కోశాధికారి రాఘవేంద్ర రెడ్డిలు మరియు ట్రస్మ బాధ్యులు వెంకటరెడ్డి రమేష్ రావు భూపాల్ రావు, కంఠా రెడ్డి, దేవేందర్ రెడ్డి, జి ఎన్ రెడ్డి, జయప్రకాష్, పరమాత్మ చారి, ప్రభాకర్ రావు, మల్లారెడ్డి, యాకయ్య, దంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జెపి ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ వి. నరేష్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు జెపి ఇన్ఫ్రా కుటుంబ సభ్యులందరికీ జెపి ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ వి.నరేష్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యత, సంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు. వెలుగుల పండుగ సందర్భంగా ప్రతి ఇంటిలో సంతోష కాంతులు నిండాలని జెపి ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ వి.నరేష్ యాదవ్ అభిలషించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయండి

– మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి దివ్యాంగులకు ఇవ్వకపోవడం కారణం ఏంటి? జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19( ప్రజా గొంతుక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నోసార్లువిన్నవించిన మా గురించి పట్టించుకోవడం లేదు అని దివ్యాంగుల సంఘాలు అంటున్నాయి మరియు మా దివ్యాంగుల జనాభా 30 లక్షలు పైచిలుకు అలాగే వాళ్ళ తల్లిదండ్రులు బంధుమి త్రులు మొత్తం 80 లక్షలు ఉన్నారని అంచనా మరియు ఎన్నికల ముందు దివ్యాంగుల ఓట్లు దాదాపుగా 20 లక్షల దివ్యాంగుల ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు అమలు చేయడం లేదో.? ఒక్కసారి తెలంగాణ రాష్ట్రంలో ఉండే దివ్యాంగుల సమాజానికి సమాధా నం సీఎం చెప్పాలని దివ్యాంగుల సంఘా లు అంటున్నాయి, ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే మేము ఏం చేయాలో అది చేసి చూపిస్తాం అని అన్నారు. వెంటనే ప్రభుత్వం అమలు చేసి దివ్యాంగుల సమాజానికి ఉచిత ప్రయాణం విద్యను ఐదు శాతం రిజర్వేషన్ ప్రభుత్వ పథకాలు మరియు ఆసరా పింఛన్లు లాంటివి అమలు చేయాలని అన్నారు.




## శ్రీ శోభ డెంటల్ ఇంప్లిమెంట్ సెంటర్ ను

# ప్రారంభించిన శ్రీరాములు అందెల

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శోభ డెంటల్ %డ% ఇంప్లిమెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు రాజామోని రాజు ముదిరాజ్, జూపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రయ్య గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలి..



కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి అదేవిధంగా నియోజకవర్గంలోని మండల ప్రజల జీవితాల్లో ఈ దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యంగా కుల్కచర్ల మండల ప్రజలకు ప్రత్యేకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడుపై మంచి,దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక ఈ దీపావళి అని పేర్కొన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఈ దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ముఖ్యంగా బాణాసంచాలు కాల్చేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మరొక్కసారి ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు,అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు,సౌభాగ్యాలు చేకూరాలని అన్నారు. ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని ఆకాంక్షించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిసి రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం ఎగ్గిడి సత్తయ్య .



బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బండ ఆంజనేయులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు మాట్లాడుతూ.....తెలంగాణలో 42% రిజర్వేషన్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో మండల కేంద్రాల్లో బంద్ జోరుగా కొనసాగింది. వివిధ వ్యాపార, విద్యా సంస్థలు, పాటించాయి. శనివారం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు అధ్యక్షతన,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి,శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 67% ఉన్న బీసీ జాతికి న్యాయం చేయడానికి 42% రిజర్వేషన్లపై అగ్రకులలు అడ్డుకుంటున్నార అని ఆరోపించారు. చట్టవిరుద్ధమైన అడ్డంకులను అధిగమించి పోరాటం కొనసాగిస్తామని, ప్రతి బీసీ విజయానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ విజయవంతం కాగా, 42% రిజర్వేషన్ల సాధనకు రాజకీయ–సామాజిక మద్దతు మరింత బలం చేకూరింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదం మరియు న్యాయపరమైన క్లారిటీ కోసం బిల్లు పెండింగ్‌లో ఉన్నా, రాజకీయ వర్గాలు, సామాజిక సంఘాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఘనంగా పోరాటం కొనసాగిస్తాయని భావిస్తున్నమన్నారు. ఈ నేపథ్యంలో బీసీ సంఘాలు, రాజకీయ నాయకులు 42% రిజర్వేషన్లు సాధించే వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పూర్తి స్థాయి ఉద్యమం చేస్తామని ప్రకటించారు.ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.అయితే ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 50 శాతంరిజర్వేన్లతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిందని. ఏమైనామెరిట్స్ ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించుకోవచ్చని సూచించిందన్నారు.ఫలితంగా రిజర్వేషన్ల పెంపు అంశం మరింత సంక్లిష్టంగా మారిందని తాజాపరిణామాలపై బీసీ సంఘాలు తీవ్ర స్థాయిలో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టేఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్ పక్కన పెట్టడంతో బీసీ సంఘాలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది.ఇందులో భాగంగా 135 బిసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాల మద్దతు తెలుపుతూ రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చాయి. బీసీలంతా కలిసి బంద్ విజయవంతం అలాగే ఈ బంద్ అన్ని పార్టీల మద్దతును కోరడంతో అన్ని పార్టీలు మద్దతును ప్రకటించాయని అన్నారు. వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి సహకరించడంతో బీసీ సంఘాలు, సంపూర్ణంగా మద్దతు తెలిపివిజయవంతం చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ ద్వారానేబీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని డిమాండ్ చేశారు. ఎస్ టి ఎస్ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, కాకి దశరథ ,అచ్చన్న పాండు, ఎడ్ల బాబురావు మన్నే జయేందర్, రామ్ చందర్ శ్రీనివాస్, బుట్టి బాలరాజ్ నిమ్మ అంజిరెడ్డి,గౌర ప్రభాకర్, సరికొండ మల్లేష్, పాండు, జగన్ అమరేందర్ ఆంజనేయులు వెంకటేష్ గౌడ్ రవి జంగయ్య,రవి గౌడ్,మల్లేష్,ప్రశాంత్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు





## రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను చైతన్యపరుస్తాం

– యాదవసంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించుకుంటామని ఉమ్మడి కరింనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేషం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ధీమావ్యక్తం చేశారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని, కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడంలేదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమెలా అనే విషయమై మోటివేటర్సుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 24న శుక్రవారం కరింనగర్ చెంజర్ల వద్దగల ఫాంహౌజులో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణతరగతులు జరుగుతాయన్నారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం యాదవులేవరు కూడా మద్యం, మాసం ముట్టవద్దని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు, మేకల రాజేందర్, అట్ల సాగర్, రాజం మహంతక్రిష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి యూత్ గొందిగూడెం పంచాయతీ క్రికెట్ టోర్నీ ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో( ప్రజా గొంతుక ప్రతినిధి)( ఆదివారం అక్టోబర్/19 గొందిగూడెంలోతాటి నాని ఆధ్వర్యంలో ఆదివాసి యూత్ దీపావళి పండుగ సందర్భంగా పంచాయతీ స్థాయిలో రెండు రోజుల క్రికెట్ టోర్నీ ప్రారంభించడం జరిగినది. ఈ టోర్నీ స్థానిక యువకులు తాటి నాని వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ముఖ్య అతిథులుగా అశ్వాపురం ఆదివాసి జెఎసి కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్,పెసా మండల అధ్యక్షులు చేప ముత్తయ్య, కొమరం భీమ్ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టగా పంచాయతీ సెక్రెటరీ పొగాకు మధుసూదన్ రావు, బొర్ర శ్రీను రిబ్బన్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి నూతన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నూతన క్రీడా మైదానానికి తమ వంతు ముఖ్యపాత్ర నుంచి అహర్నిశలు కష్టపడి నూతన క్రీడ మైదానానికి పూర్తి రూపు వైభవాన్ని తెచ్చిన ఆదివాసీ యూత్ అధ్యక్షులు వర్స శివ కార్యదర్శిలు కాటిబోయిన సమ్మయ్య చిచ్చోడి లక్ష్మణ్ కాకా గాంధీ పాయం చంటి కాటిబోయిన నాగేందర్ గొల్లపల్లి బాలు, కొరస నరసింహారావు,నాయిని , %ఝ%నరసింహారావు, ఉప్పనోంతల మహేష్, సవలం శ్రీను, పూనెం కిట్టు గ్రామ పెద్దలు ఉమ్మడి పంచాయితీ యువత క్రీడాకారులు క్రీడభిమానులు పాల్గొన్నారు



## ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మరణంపై సంతాపం ప్రజా గొంతుక :గంగాపూర్, చిన్నకోడూరు మండలం, అక్టోబర్ 19:తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఈరోజు గంగాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన విజ్జయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖంలో భాగస్వామ్యులయ్యారు.పరామర్శ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, “ఎర్రోళ్ల విజ్జయ్య సమాజ సేవలో నిలిచిన వ్యక్తి. ఆయన మరణం పెద్ద నష్టం” అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి దశదినకర్మ కార్యక్రమం



ఎర్రోళ్ల విజ్జయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రప్రజా గొంతుక.గంగాపూర్, చిన్నకోడూరు మండలం, అక్టోబర్ 19:తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గారు ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, గంగాపూర్ గ్రామంలోని వారి నివాసంలో దశదినకర్మ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరై విజ్జయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విజ్జయ్య అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని విజ్జయ్య గారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ యువనాయకులు దినేష్ సాగర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజలందరికీ దీపావళిశుభాకాంక్షలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: అక్టోబర్:019 :హాలియా నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజలందరికీ మిత్రులకి శ్రేయోభిలాషులకీ వ్యాపారస్తులకు టైమ్ స్కూల్ మరియు,యం యన్ ఆర్ ఫౌండేషన్ తరపున మంద నరేందర్ రెడ్డి ,పేరు పేరున దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు

## ఎంబిబిఎస్ విద్యార్థికి చేయూత కోడాల అల్వాల్ రెడ్డి 10000 రూ:లు ఆర్థిక సహాయం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన డెం కాల ఈశ్వర్ సాయి, తండ్రి జానయ్య ఇటీవల విడుదల చేసిన ఎంబిబిఎస్ ఫలితాలలో ర్యాంకు సాధించడంతో చాలా సంతోషకరమని అతని చదువు కోసం కోడాల అల్వాల్ రెడ్డి సాయికి ,పై చదువుల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.



## దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు శుభాలు,సౌభాగ్యలు నింపాలి. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి .కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి మండల ప్రజల జీవితాల్లో ఈ దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యంగా కుల్కచర్ల మండల ప్రజలకు ప్రత్యేకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చీకటి మీద వెలుగు, చెడుపై మంచి,దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక ఈ దీపావళి అని పేర్కొన్నారు.ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఈ దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.ముఖ్యంగా బాణాసంచాలు కాల్చేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మరొక్కసారి ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు,అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు,సౌభాగ్యాలు చేకూరాలని అన్నారు.ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని ఆకాంక్షించారు.




## చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి

బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 19) మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా పార్టీ అధ్యక్షురా లు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పిల్లలు పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో అందరికీ శుభం చేకూరాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం20అక్టోబర్2025

# ఘనంగాకల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు




మారుతున్న కాలానికనుగుణంగా వృత్తిలో మార్పులు తేవాలి %ఖ+ఖూ% రాష్ట్ర అధ్యక్షులు %వీఎ% రమణ రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాలలో రాణించాలి -రాష్ట్ర %ఖ+ఖూ% వార్షికోత్సవ సభలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరుప్రజాగొంతుక /కేసముద్రం/ అక్టోబర్ /19 కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు 50 మంది పాల్గొని కళాకారులు పాల్గొని కల్లుగీత వృత్తి లో పడుతున్న ఇబ్బందులు,తాటి ఈత చెట్ల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పాటలు, కవితలు వినిపించారు. మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అనేక మార్పులు జరుగుతున్నాయని కల్లుగీత వృత్తిలో కూడా ఆధునీకరణ తీసుకురావాలని అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను పరిష్కార మార్గాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి, వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న %ఖూచీూ% సంస్థకు అభినందనలు తెలియజేసి వారి ప్రతినిధి నాతి గణేష్ గౌడ్ గారిని ప్రముఖ పాటల రచయిత సింగర్ మానుకోట ప్రసాద్ గౌడ్ గారి ని గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ ఘనంగా సన్మానించారులి ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్,వివిధ కుల సంఘాల రాష్ట నాయకులు, %ఖ+ఖూ% రాష్ట్ర కమిటీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.. చిక్కిరి శ్రీకాంత్

టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ దీపావళి పండుగ సందర్భంగా.. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. ముఖ్యంగా దీపావళి పండుగ రోజున.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలకి టపాకాయలు పేల్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు.. మనం ఎన్నో చూస్తున్నాం.. దీపావళి పండుగ రోజు ఉదయం పూజతో మొదలుపెట్టుకొని.. తెల్లారి లేచి చూసే వరకల్లా.. ఎన్నో సంఘటనలు జరుగుతున్నట్టుగా చూస్తున్నాం కాబట్టి తల్లిదండ్రుల ఆధ్వర్యంలోనే తప్పనిసరి టపాసులు దగ్గరుండి చూడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది రాష్ట్ర ప్రజలతో పాటు.. జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# పాఠశాలలకు చెల్లించాల్సి బకాయి వెంటనే విడుదల చేయాలని. ఎంపీ గడ్డం వంశి



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి రిపోర్టర్/నూక రాందాసు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ.పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ గడ్డం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన అత్యవసర సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఆయన ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక , ఇంధన శాఖ) భట్టి విక్రమార్క మల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక లేఖలు పంపించారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్(బి ఎ ఏస్ ఎస్) కింద చదువుతున్న దాదాపు 25,000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు వచ్చి తనకు స్వయంగా విజ్ఞప్తి చేశారని ఎంపీ వంశీ తెలిపారు.ప్రభుత్వం నుంచి సుమారు ?200 కోట్లు బకాయిలు ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించాల్సి ఉందని, ఈ ఆలస్యంతో పాఠశాలలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ తరగతులకు అనుమతించకపోవడం, హెచ్చరికలు ఇవ్వడం, సదుపాయాలను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో పేద, వెనుకబడిన కుటుంబాలు తీవ్ర సమస్యల్లో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఎంపీ వంశీ కృష్ణ ప్రభుత్వం తక్షణమే తీసుకోవాల్సిన మూడు ప్రధాన చర్యలు సూచించారు.ప్రైవేట్ పాఠశాలలకు పెండింగ్ రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలి, విద్యార్థుల విద్యలో అంతరాయం కలగకుండా చూడాలి.బి ఎ ఏస్ ఎస్‌పథకం కింద ఉన్న పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వాలి, చెల్లింపులు లేవన్న కారణంతో విద్యార్థుల ప్రవేశం , తరగతులను నిరాకరించకూడదు. భవిష్యత్తులో నిధుల విడుదలకు పారదర్శకమైన, సమయబద్ధమైన విధానం రూపొందించాలని లేఖలో వంశీ పేర్కొన్నారు.ఈ విద్యార్థులు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వారికి నాణ్యమైన విద్య అందించడమే సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి లక్ష్మణ్ కుమార్ , ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పేకాట స్థావరలపై దాడులు

## 81.మంది పై కేసులు నమోదు



ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కరుణాకర్ పేకాట స్థానాలపై దాడులు కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు పేకాట స్థానాలపై పోలీసులు వివిధ పోలీసులు పరిధిలో దాడులు చేశారు ఈ దాడుల్లో పొర వ్యక్తులను అదుపుగా తీసుకున్నట్లుగా పోలీసులు తెలియజేశారు వారి వద్ద నుండి నగదు 85.312.మొబైల్స్ 41.మోటార్ సైకిళ్ళు 9 స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు పేకాట ఆడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లు ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ఫామ్ హౌస్ లో ఇండ్లలో బహిరంగ ప్రదేశంలో జూదం మరి ఇతర ఇతర చట్రా వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇలాంటి సమాచారం తెలిస్తే పోలీస్ కంట్రోల్ మొబైల్ నెంబర్ కు 8712686133. లేదా సంబంధిత పోలీస్ అధికారులకు.100 డయల్ కు సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లను కోపంగాసమాచారం అందించిన వారి పేర్లను గొప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలియజేశారు ఉంచబడతాయని ఎస్పీ తెలియజేశారు

# పేద ప్రజలకు ఆపద్బాంధవుడు మహేష్ గుప్త..



ప్రజాగొంతుక//నర్సాపూర్//శివం పేట//అక్టోబర్19//మెదక్ జిల్లా శివం పేట మండల మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్త కుటుంబ నేపథ్యం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కుటుంబ నేపథ్యం. కాగ వారి తాత పబ్బ అంజయ్య గత వంద సంవత్సరాల క్రితం కరువు ,కాటకాలు వచ్చినప్పుడు మండలంలోని ప్రజలను అక్కున చేర్చుకుని ఆదుకున్నాడనీ ప్రజల ప్రగాఢ విశ్వాసం..నేడు వాళ్ళ తాత ఆశయాలను అందిపుచ్చుకొని మాజీ శివం పేట జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త ప్రజాసేవకు అంకితమయ్యారు.అన్నా అంటే నేనున్నా అంటూ ప్రజలవద్దకు వెళ్ళి వాళ్ళ సమస్యలను పరిస్కరిస్తున్నాడు.తన సొంత నిధులతో మండలంలో ఉన్న 37 గ్రామాలలో త్రాగునీటి సమస్య తీర్చారు.అలాగే బోరుబావిలో నీరు రావడం లేదు బోరు వేయించండి అంటే గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చడానికి 46 బోర్లు వేయించాడు.వీధి దీపాలు లేని చాలా గ్రామాలలో ,తండాలో వీధి దీపాలు అమర్చడం జరిగింది.సుమారు 20 మంది పేద విద్యార్థులకు పై చదువులకోసం ఆర్థిక సహాయం అందించారు.గ్రామాలలో అనారోగ్యంతో మరణించిన,ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు నేనున్నా అంటూ బరోసా కల్పించి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు అండగా ఉంటున్నాడు.ఇప్పటివరకు ప్రమాదంలో మరణించిన, 420 మందికి అదేవిధంగా గాయపడిన 300 మందికి నేనున్నా అంటూ బరోసా కల్పించారు.నర్సాపూర్ నియోజకవరగంలోని గోడ సున్నాలు వేసే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించారు.కరోనా సమయంలో విద్యార్థినులకు ఆన్లైన్ క్లాస్ లు వినడానికి స్మార్ట్ ఫోన్లు అందజేశారు.114మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందించడం జరిగింది.శివం పేట మండల కేంద్రంలో నెలకొల్పబడిన శ్రీ శ్రీ బాగలా ముఖి అమ్మవారి ఆలయనిర్మాణం గురించి కోట్ల విలువ చేసే భూమి 20గుంటలు గుడికి అందజేశారు. ఈ విధంగా మండలం లో నే కాకుండా ఆయన దగ్గరకు వెళ్లి అన్నా నాకు ఈ సమస్య ఉంది అంటే వారికి తనవంతు సహాయం అందిస్తూ పేదప్రజల గుండెల్లో గుడికట్టుకున్న ఆపద్భాందవుడయ్యాడు.



# ఘనంగా పాత్రికేయుని జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఉమ్మిడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం హుజూరాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ చౌరస్తా టీం సభ్యులు,పాత్రికేయులు జూపాక శివమణి జన్మదిన వేడుకలు హుజూరాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ గాజంగి అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా బీసీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,పలువురు పాత్రికేయులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జూపాక శివమణి ఎరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,పాత్రికేయ రంగంలో రాణించి పేరు ప్రఖ్యాతులను పొంది, ప్రజా సమస్యలపై గళమెత్తాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఇప్పకాయల సాగర్,ఇప్పలపల్లి నరేష్,ఇల్లందుల నవీన్,బీసీ నాయకులు వేముల రమేష్, రాహుల్,ప్రశాంత్,అనిల్, చంద్రమౌళి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయ వాది కట్టెబోయిన అనిల్ కుమార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:19హాలియా లో ఇండస్ట్రీ నెలకొల్పడం అభినందనీయ విషయం,ఇండస్ట్రీ లో లోకల్ వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలినాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం లోని ఇబ్రహీంపేట స్టేజ్ వద్ద మా తులసి యూపీవీసి విండోస్ మరియు స్టీల్ ఇండస్ట్రీస్ నెలకోల్పోడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వారి ఆహ్వానమేరకు హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియు ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, అనిల్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసినారు.ఆనంతరం కంపెనీ యాజమాన్యం ఇరువురిని శాలువతో సన్మానించినారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ హాలియా లో ఇండస్ట్రీ నెలకొల్పడం అభినందనీయ విషయం అని ఇండస్ట్రీ లో లోకల్ వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ ఎమ్.చౌదరి,హాలియా మున్సిపల్ మాజీ కో -ఆప్షన్ మెంబర్ చాపల సైదులు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనువాస్,సీనియర్ నాయకులు కోట నాగిరెడ్డి, అవుదొడ్డి సాగర్ యాదవ్,వీరమళ్ళ వెంకటేశం,వంశీ కృష్ణ, అంకారం, మన్నెం కోటి, రావుల రాము యాదవ్,మోకారాల అనిల్, బొమ్మిశెట్టి రామలింగయ్య పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి






మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రజా గొంతుక అక్టోబర్ 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రము లోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 4 వ జిల్లా మహా సభలు ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు చిక్కుల శ్రీను జెండా ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు.ఈ మహా సభలో అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామ పంచాయతీ కార్మికుల కు ఎన్నికల ముందు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాగ్దానాలు అన్ని విస్మరించి పంచాయతీ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని,ప్రజా పాలన ప్రభుత్వం లో కార్మికులు పస్తులు ఉండాలానని పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులందరిని పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల పై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.ఈ నెల 24 వ తేదీన గార్ల మండలం లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, దమ్మపేట మండల కన్వీనర్ రఘు,చిక్కుల శ్రీను,యాదగిరి వెంకటప్పయ్య,గంటా శ్రీనివాసరావు,పోడియం వినోద్,సోడెం మరియు కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో గర్భిణీ కి రక్తం అందజేసిన. నవీన్ రెడ్డి




జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ముదాం శ్రీధర్ పటేల్గర్భిణీకి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి రక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవత్వంతో మరొక మనిషికి రక్తం పంచడమే రక్తదానం ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కరుణాకం కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నమిత అనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఏ నెగటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన రాజంపేట మండల కేంద్రానికి చెందిన నవీన్ రెడ్డి గారి సహకారంతో వారికీ కావాల్సిన ఏ నెగెటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే 9848687025,9666620006 నంబర్ లను సంప్రదించగలరు అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిషోర్,రాజిరెడ్డి మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు



## మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి ఘనంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం, మండల కేంద్రంలో ఆదివారం.అక్టోబర్ ప్రజా గొంతుక న్యూస్/ 19 కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవనం లో మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నేతలు, ఆమె భారత దేశ అభివృద్ధికి చేసిన అసమాన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఇందిరాగాంధీ దేశ ఏకత్వానికి ప్రతీకగా నిలిచారని, ఆమె తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు సంపత్, గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు భూతం వెంకన్న, శశికాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చందాయి పేట గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్. అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా గ్రామప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. మెదక్ జిల్లా చేగుంట మండలం, చందాయి పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని ఆ దుర్గ భవాని అమ్మవారిని ప్రార్థిస్తున్నా. ఈ దీపావళి పండుగ వెలుగులు మన గ్రామానికి మరింత వెలుగులు తెచ్చేలా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మారాలని ఆశిస్తున్నాను. గ్రామప్రజలంతా కుటుంబ సభ్యులతో కలసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్న. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం జరిగింది.




## గ్రూప్ 2 ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన పవన్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు మండల పంచాయతీ అధికారిగా ఎంపికైన పవన్ కు కాలనీ మహిళల ఘన సన్మానం. సుల్తానాబాద్ పట్టణ కేంద్రం స్వప్న కాలానికి చెందిన పిట్టల పద్మ - సాగర్ దంపతుల కుమారుడు పవన్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో 327 ర్యాంకు సాధించి, నిన్న హైదరాబాదులోని శిల్పారామం లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా మండల పంచాయతీ అధికారిగా నియామక పత్రం అందుకున్నారు. గత ఆరు నెలల క్రితం ప్రభుత్వ విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షలలో ఎంపికై పెద్దపల్లి కమర్షియల్ టాక్స్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పవన్ ఎంపిక పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పవన్ ను మహిళలు మిఠాయిలు తినిపించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, కాలనీ మహిళలు రాజేశ్వరి, రమాదేవి ,శ్వేత,శారద,మౌనిక, మేఘమాల, రాధా మనిషా, రమ్య, సుజాత తదితర మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు దీపావళి పండుగ,సదర్ ఉత్సవాల శుభాకాంక్షలు



ప్రజా గొంతుక /బంజారాహిల్స్/ అక్టోబర్/ 19దీపావళి (దీపాల పండుగ),సదర్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలందరికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ,వెలుగుల వేడుక అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మీకి ప్రత్యేక పూజలు చేసే,సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ పర్వదినం సందర్భంగా యాదవ సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగాలని,వెలుగులు ప్రసరించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.



## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధి లో బుచ్చిరెడ్డిపాలెం(నక్కలగరువు) గ్రామ శాఖ అధ్యక్షులు దేవి శెట్టి సురేష్ తాత ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు దేవి శెట్టి అప్పయ్య స్వర్గస్తులవగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ గ్రామ శాఖ అధ్యక్షులు సంపసాల రామకృష్ణ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు సైదల్లిపురం మాజీ సర్పంచ పులి బండ్ల చిట్టిబాబు తదితరులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం20అక్టోబర్2025

# జగిత్యాల జిల్లాలో అంబేద్కర్ స్మరణం నల్ల శ్యామ్



జగిత్యాల జిల్లా అక్టోబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మగ్గిడి నర్సయ్య, న్యాయవాది, అంబేద్కర్ యువజన సంఘము జాతీయ ఉపాధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మగ్గిడి నర్సయ్య ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. కులాలు, కులతత్వం అంతరించే వరకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కాపాడబడి అమల్లో ఉండాలని ఆకాంక్షించారు. మన దేశంలో గత దశాబ్ద కాలంగా తీవ్ర స్థాయిలో పెరిగిపోయిన కులతత్వం విధానాల నేపథ్యంలో బలహీన వర్గాలైన ఏస్సి ఏస్టి లు కేవలం అంబేద్కరిజం ద్వారా మాత్రమే గుర్తింపు పొందుతామని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రివర్యులు అయినా ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్ లో ఉన్న మన గుర్తింపు అంబేద్కర్ వాదం మాత్రమే అన్నారు. ఈరోజు గొప్ప కార్యక్రమం అతిథి గా నన్ను ఆహ్వానించిన నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కులాల పునాదుల నిర్మాణమైన భారత సమాజ%శీ%లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేకుంటే సనాతన ధర్మం ముసుగులో బానిసత్వం అధికారికంగా అమలు చేయాలనీ మతతత్వవాదులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఏ స్సి ఏస్టి బి సి లు సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్నారు. వీరికి రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే స్వేచ్ఛా, స్వతంత్ర%శీ% పొందుతున్నారు. రాజ్యాంగం మారిస్తే పురాతన రోజులు త్వరలోనే ఎదురుకొంటామని అందుకే బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమల్ల లక్ష్మీనారాయణ మద్దెల నారాయణ రిటైర్డ్ ఎంఈఓ ఆల్ ఇండియా అంబేద్కరయువజన సంఘం జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్ తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు అడ్వకేట్ ఉమా మహేష్ బోనాల రత్నయ్య బోన్ కంటిరవి ప్రజెంట్ లక్ష్మీనారాయణ దాసరి లచ్చయ్య కంటే అంజయ్య శాంతయ్య సంకె మహేష్ నల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గ మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి



ఇందిరా మహిళా డైయిరీ నా చిరకాల వాంఛ పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొనివ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పంతులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్, విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ ఆర్ సన్యాసయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మరియు మతికేపల్లి ఏఎంసీ చైర్మన్లు బండారు నరసింహారావు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు...




తెలంగాణ బిజెపి గిరిజన మహిళా మోర్చా కన్వీనర్.... బానోత్ జ్యోతి నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హైదరాబాద్: అక్టోబర్:19 అంధకారంపై వెలుగు విజయం సాధించిన సందర్భాన్ని గుర్తు చేసే దీపావళి పండుగ ప్రతి మనసులో ఆశ, ఆనందం, ఐక్యత అనే దీపాలను వెలిగించాలి. ప్రతి ఇంటిలో సంతోషం నిండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యం, ఐశ్వర్యం, అభివృద్ధి పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగి, తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపేలా, కొత్త ఉత్సాహం, కొత్త ఆశలతో నిండిన పండుగగా మారాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి గిరిజన మహిళా మోర్చా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ కోరుకుంటున్నాను. అని అన్నారు



# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో ఆదివారం ( ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/19నెల్లిపాక గౌడ సంఘం అధ్యక్షుడు: పొడిశెట్టి రాములు సమక్షంలో..అశ్వాపురం ::మండలం పరిధిలోని నెల్లిపాక గౌడ సంఘం ఆధ్వర్యంలో మొండికుంట, మల్లెలమడుగు, రామచంద్రపురం గౌడ సోదరులు కలిసి ఆదివారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల గౌడ కుటుంబాలకు వారు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. తదుపరి శ్రీ కంట్ల మహేశ్వర స్వామి పూజలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు నెల్లిపాక గౌడ సంఘం అధ్యక్షుడు పొడిచెట్టి రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలమల రాములు పొడిచెట్టి వెంకన్న చలమల వీరేశ కొండ బక్కయ్య కొండ యాదగిరి గొప్పగాని శ్రీను గంధసిరి ఉప్పలయ్యపెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్ నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగ చీకట్లపై వెలుగుల విజయం, చెడుపై మేలుకి చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం నింపుతూ కుటుంబాల్లో సౌభాగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ స్నేహం, సౌహార్దం, సోదరభావంతో కలిసి దీపావళిని జరుపుకోవాలని కోరారు. పండుగలు సమాజంలో ఐక్యత, సామరస్యానికి ప్రతీకలని, అందరి జీవితాల్లో సంతోష దీపాలు వెలిగించాలని ఆయన అభిలషించారు. ఈ పండుగ సమయంలో పటాకులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణాన్ని కాపాడే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రేమ, శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించిన అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్ నాయక్ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ప్రజలకు దీపావళి. శుభాకాంక్షలు మున్నూరు కాపు యువత నాయకులు. కరుణాకర్



ప్రజా గొంతుక న్యూస్. ప్రతినిధి దీపావళి ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ, వెలుగుల వేడుక అని పేర్కొన్నారు. ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మీకి ప్రత్యేక పూజలు చేసే, సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని కరుణాకర్ చెప్పారు. ఈ పర్వదినం సందర్భంగా భారత సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా కరుణాకర్. కోరారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగాలని, వెలుగులు ప్రసరించాలని ఆకాంక్షించారు.

# ఆవుల సత్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ నామ స్మరణ



జగిత్యాల జిల్లా అక్టోబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గొల్లపెల్లి మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ గారి నామ స్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నేమరుగోమ్ముల ధర్మారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల వారికీ సమాన హక్కులు కలిపించారు. మహిళల హక్కుల కోసం తన న్యాయ శాఖ మంత్రి పదవి కూడా రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో గొల్లపెల్లి మాజీ ఎంపీపీ హన్మాండ్లు, గొల్లపెల్లి మాజీ ఉపసర్పంచ్ మారం శేఖర్, %సావీజ% డైరెక్టర్ జెరిపోతుల కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు కొండ్ర తిరుపతి, తడగొండ విజయ్ కుమార్, ఇప్ప మల్లేష్, చెవులమద్ది గంగాధర్, బోనగిరి వెంకటేష్, భోజనపు శ్రీనివాస్, మద్దూరి నవీన్, చెవులమద్ది మల్లేష్, జంగిలి శ్రీనివాస్, గొల్లపెల్లి రాజకుమార్, నక్క అశోక్, చెవులమద్ది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సోమిశెట్టి రమేష్ కుటుంబని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారంపల్లి గ్రామ నికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోమిశెట్టి రమేష్ తండ్రి మల్లయ్య ఇటీవల మరణించగా, వారి సొంత గ్రామం రామయ్యపల్లె రామగిరి మండలం లో నిర్వహించిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారుఈ కార్యక్రమంలో మంత్రి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి



ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 19) సూర్యాపేట:చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.



# మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.. మహేష్ గౌడ్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి కందుకూర్ మండల్ అధ్యక్షులు మహేష్ గౌడ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ అసైన్డ్ భూమి సమితి కందుకూర్ మండల్ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ దీపావళి పండుగ సందర్భంగా.. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. ముఖ్యంగా దీపావళి పండుగ రోజున.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలకి టపాకాయలు పేల్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు.. మనం ఎన్నో చూస్తున్నాం.. దీపావళి పండుగ రోజు ఉదయం పూజతో మొదలుపెట్టుకొని.. తెల్లారి లేచి చూసే వరకల్లా.. ఎన్నో సంఘటనలు జరుగుతున్నట్టుగా చూస్తున్నాం కాబట్టి తల్లిదండ్రుల ఆధ్వర్యంలోనే తప్పనిసరి టపాసులు దగ్గరుండి చూడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది కందుకూరు మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ అసైన్డ్ భూమి సమితి కందుకూర్ మండల్ అధ్యక్షులు మహేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# కోరుట్ల మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

కోరుట్ల పట్టణ,మండల యువజన కాంగ్రెస్ విభాగం ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల ప్రకాశాల పండుగ అయిన దీపావళి సందర్భంగా కోరుట్ల మండల ప్రజలందరికీ, యువజన నాయకులందరికీ దీపావళి శుభాకాంక్షలు అని కోరుట్ల పట్టణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్ తెలిపారు.కోరుట్ల నియోజక వర్గం జువ్వాడి నర్సింగరావు మరియు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమంలో ముందుందని తెలిపారు .ఈ పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపుతూ, ప్రతి మనసులో సంతోషం నింపాలని ఆకాంక్షిస్తున్నాము.దీపావళి పండుగ మన దేశ సంస్కృతికి ప్రతీక. అంధకారంపై వెలుగుల విజయాన్ని సూచించే ఈ పర్వదినం మన జీవితాల్లో ఆశ, ఆనందం, స్నేహం, ఐకమత్యం నింపేలా ఉండాలి. కోరుట్ల మండల యువజన నాయకులు సామాజిక సేవా కార్యక్రమాల్లో, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ దీపావళి కోరుట్ల మండల ప్రజల ఇళ్లలో సుఖశాంతులు, సంపదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.



# ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 19)సూర్యాపేట: రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలో ఆదివారం ఐదో వార్డు దాసాయిగూడెం,నాలుగో వార్డు రాంకోటి తండా,దుబ్బ తండాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఏ గ్రేడుకు 2, 389, సాధారణ రకం 2,369, సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తూ దేశంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. అప్పటి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆలోచన మేరకు మహిళా సంఘాలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించి పదిహేడు శాతం మ్యాచరు ఉండేలా, రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ, నాయకులు జాటోతు మకట్ లాల్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, చిలుముల సునీల్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, మెప్మా కోఆర్డినేటర్ శ్వేత,సివో ఉమా, దాసాయిగూడెం ఐకెపి కేంద్రం నిర్వాహకులు పసుల శిరీష, ఆర్పీ దుత్తుల సైదమ్మ, గుండెబోయిన నిర్మల, జనిగ పద్మ, మోదాల శాంతమ్మ, రామకోటి తండా ఐకెపి నిర్వాహకురాలు జాటో చిలకమ్మ, ఆర్పీ బి, జ్యోతి, డి, లక్ష్మి, జె, బాల, సుధాకర్, ధరావత్ కృష్ణ, జాటోత్ మోతిలాల్,జె, మోతీలాల్, డి, హను, సంతోష్, లింగా నాయక్, దుబ్బ తండా ఐకెపి కేంద్రం నిర్వాహకురాలు బి, భద్రమ్మ, ఆర్పీ బి,ఎల్లోరా, కార్యదర్శి బి, శాంత, కోశాధికారి భూక్య బుజ్జి, బానోతు వెంకన్న, వల్యా, పులియా, రవి, రమేష్, భాను, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గ మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

ఇందిరా మహిళా డైయిరీ నా చిరకాల వాంఛ పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేసరు ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొనివ్వాలని ఆరోజు భావించానన్నారు.అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు.ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు,సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు,దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని,అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని,వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు.ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి,ప్రతి 10 గ్రామాలను యూనిట్గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు.అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు.ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు.డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు.ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పంతులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు.బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ పరిశ్రమను అమూల్,విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు.పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు.ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి,ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ ఆర్ సన్యాసయ్య,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మధిర మరియు మతికేపల్లి ఏఎంసీ చైర్మన్లు బండారు నరసింహారావు అంబటి వెంకటేశ్వర్లు,మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.



# కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్ ),కోరుట్ల కోరుట్ల మండలం పైడిమడుగు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కిచెన్ షెడ్ నిర్మాణానికి ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే విద్యార్థులకు వంట చేయడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గ్రామ నాయకులు జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ తీసుకెళ్లి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా ఆదివారం భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పైడుమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మంత్రిపల్లి జనార్ధన్ పోతుగంటి శంకర్ బొల్లె నర్సయ్య ముక్కెర లింబాద్రి పుల్లూరు వెంకటేష్ గౌడ్ పడాల లచ్చన్న కృష్ణారెడ్డి మహిపాల్ రెడ్డి ఆశిరెడ్డి రాజేష్ నెమిల్ల రామ్మోహన్ దుంపల అశోక్ దొమ్మటీ నరేందర్ దొమ్మాటీ తిరుపతి పెద్ది సత్యం కాశిరెడ్డి శేఖర్ అక్షయ్ సోహెల్ మోహన్ రెడ్డి గౌతమ్ మ్యకల శ్రీనివాస్ కొంతం నవీన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# శాస్త్రోక్తంగా.. అంకురార్పణం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొలువుదీరిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి అంకురార్పణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా అదివారం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి విష్ణు సహస్రనామ పారాయణం, యాగశాల ప్రవేశం నిర్వహించి అనంతర అంకురారోహణ కార్యక్రమాల నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.



# స్వామి వారికి ఉత్సవ మకర తోరణం బహుకరణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజా గుంతక ): జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన టీచర్ గోవింద్ కుటుంబ సభ్యులు ఉత్సవ మకర తోరణం ఆలయ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పెద్దలు వారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో భక్తులు నవీన్ కుమార్, రవిబాబు, వెంకటేష్ కుటుంబ సభ్యులు, ద్వారకానందన్, కుశంక్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం20అక్టోబర్2025



## ప్రజలందరికీ దీపావళిశుభాకాంక్షలు

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- దీపావళి పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు,పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా%ొ%..దుష్ట శక్తులపై%ొ%. దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని,ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని అభిలషించారు. మనలోనీ అజ్ఞానాందకారాన్ని తొలగించి,జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి%ొ%..ఈ దీపావళి పర్వదినాన ఆధనలక్ష్మి, ధాన్యలక్ష్మిలతో మన తుంగతుర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండగ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఇవ్వాలని కోరుకుంటూ%ొ%.. మన కష్ట సుఖాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కి కూడా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి ఘనంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం, ఆదివారం, ప్రజా గొంతుక న్యూస్అక్టోబర్/19అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవనం లో మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, ఆమె భారత దేశ అభివృద్ధికి చేసిన అసమాన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఇందిరాగాంధీ దేశ ఏకత్వానికి ప్రతీకగా నిలిచారని, ఆమె తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు సంపత్, గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు భూతం వెంకన్న, శశికాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఇస్సునపల్లి-మద్దికుంట గ్రామాల. లింకు రోడ్డు అదుపు తప్పితే అదోగతి

రామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి కరుణాకర్. కామారెడ్డి జిల్లా రామరెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో పూర్తిగ రోడ్డు ధ్వంసం అయినది రామారెడ్డి ఇసన్న పల్లి మరియు మద్దికుంట మధ్యలో లింక్ రోడ్డు ఉన్నది కావున ఎక్కువ మంది ప్రయాణికులు ఇదే రోడ్డుపై ప్రయాణిస్తూ ఉంటారు అది కూడా గ్రామంలో శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం కొలువైయున్నది ఇసన్న పల్లి మద్దికుంట లింక్ రోడ్డుపై ఎంతో మంది ప్రయాణికులు చాలామంది దేవస్థానానికి వస్తుంటారు పోతుంటారు వ్యాపార సముదాయ నడుస్తుంటే వెళుంటాయి కానీ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నష్టం లేకుండా బాగు చేయాలని ప్రయాణికులు కోరుకుంటానుర్ ఒకవేళ అదుపుతప్పి పడితే రోడ్డుపైన పాతాళనికేతప్ప దయచేసి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రోడ్డుని బాగు చేయలేక చేయగలరని ప్రయాణికులు కోరుతున్నారు లేనిచో తాత్కాలికంగా రోడ్డునైన ఏర్పాటు చేయగలరనిదయచేసి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రోడ్డుని బాగు చేయగలరని ప్రయాణికులు కోరుతున్నారు లేనిచో తాత్కాలికంగా రోడ్డునైన ఏర్పాటు చేయగలరని ప్రయాణికులు మనవి చేస్తున్నారు ప్రయాణికులు మనవి చేస్తున్నారు



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...

ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయాలు చేసుకోవాలి...కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ఆదేశాల మేరకు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తొ కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు .అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొంది లాభాలు ఆర్జించాలని కోరుకుంటున్నామన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, దోడ బాపు రెడ్డి, అబ్దుల్ వాషిద్, పడాల కవిత లచ్చయ్య, శ్రీరాముల అమరేందర్, నాయకులు శంకర్ గౌడ్, అన్నం అనిల్, ఏనుగు రకేష్, జనార్దన్, గణేష్, అశోక్, తోట గంగాధర్, నగునూరి గంగాధర్, ఎండీ అదీబ్, తొట్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరీ జయంతి వేడుకలు

చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల కేంద్రంలో విజయ ధన్వంతరీ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ శ్రీ ధన్వంతరి ఫోటోకు పూలమాలలు వేసి సంఘం సభ్యులు అందరూ కలిసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ ధన్వంతరి జయంతిని సాధారణంగా దీపావళి పండుగలో మొదటి రోజున జరుపుకునే ధన త్రయోదశి (ధన్తేరస్) రోజున జరుపుకుంటారని అన్నారు. ఇది ఆశ్వయుజ బహుళ త్రయోదశి తిథి రోజున వస్తుంది.ధన్వంతరిని ఆయుర్వేద వైద్యానికి అధిపతిగా, శ్రీమహావిష్ణువు అవతారంగా భావిస్తార తీయజేశారు.జొనల్ అధ్యక్షులు బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ పురాణాల ప్రకారం, క్షీరసాగర మథనం సమయంలో ఆయన అమృత కలశంతో ఆదివారం రోజునే ఉద్భవించారని తెలియజేసారు.ఆదివారం రోజున ఆరోగ్య దేవత అయిన ధన్వంతరిని పూజించడం వల్ల ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు లభిస్తాయని నమ్మకం అన్నారు.ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ మాట్లాడుతూభారతదేశంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం (నేషనల్ ఆయుర్వేద డే) గా పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పసుల యాదయ్య గంగాపురం సత్యనారాయణ నిమ్మల యాదగిరి సాతిరి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి మైలారం రాజు గట్టు మల్లేష్ లింగాల వెంకటేష్ సుదర్శన్ మెండ మల్లేష్ మంత్రి యాదగిరి నూనె వెంకటేష్ మైలారం కృష్ణ దుస్స నరేందర్,వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్

బోనకల్ మండలంలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన..

లక్ష్మీపురంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలసి పరిశీలించిన భట్టి విక్రమార్క..



## ఆదివాసి యూత్ గొందిగూడెం పంచాయతీ క్రికెట్ టోర్నీ ఏర్పాటు తాటి నాని ఆధ్వర్యంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ప్రజాగుంతక న్యూస్ అక్టోబర్/19గొంది గూడెం గ్రామంలో ఆదివాసి యూత్ దీపావళి పండుగ సందర్భంగా పంచాయతీ స్థాయిలో రెండు రోజుల క్రికెట్ టోర్నీ ప్రారంభించడం జరిగినది. ఈ టోర్నీ స్థానిక యువకులు తాటి నాని వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ముఖ్య అతిథులుగా అశ్వాపురం ఆదివాసి జెఎసి కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్,పెసా మండల అధ్యక్షులు చేప ముత్తయ్య, కొమరం భీమ్ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టగా పంచాయతీ సెక్రెటరీ పొగాకు మధుసూదన్ రావు, బొర్ర శ్రీను రిబ్బన్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి నూతన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నూతన క్రీడా మైదానానికి తమ వంతు ముఖ్యపాత్ర నుంచి అహర్నిశలు కష్టపడి నూతన క్రీడ మైదానానికి పూర్తి రూపు వైభవాన్ని తెచ్చిన ఆదివాసీ యూత్ అధ్యక్షులు వర్ష శివ కార్యదర్శిలు కాటిబోయిన సమ్మయ్య చిచ్చోడి లక్ష్మణ్ కాకా గాంధీ పాయం చంటి కాటిబోయిన నాగేందర్ గొల్లపల్లి బాలు, కొరస నరసింహారావు,నాయిని నరసింహారావు, ఉప్పనోంతల మహేష్, సవలం శ్రీను, పూనెం కిట్టు గ్రామ పెద్దలు ఉమ్మడి పంచాయితీ యువత క్రీడాకారులు క్రీడభిమానులు పాల్గొన్నారు

## భర్త వేరే ఆవిడను పెళ్లి చేసుకున్నాడని భార్య ఆత్మహత్య



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్19) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాందారి పేట గుట్టల వద్ద గోరుకొత్తపల్లి మండలం చెంచుపల్లి గ్రామానికి చెందిన కోమరిగిరి వెంకటమ్మ ఆత్మహత్య ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే గోరుకొత్తపల్లి మండలం చెంచుపల్లి చెంచుపల్లి గ్రామానికి చెందిన కోమరిగిరి రాజు వెంకటమ్మ ను 20 సంవత్సరాల క్రితం వివాహం చేసుకోగా వారికి ముగ్గురు సంతానం ఇందులో ఇద్దరు కొడుకులకు పెళ్లిళ్లు కాగా ఒక కూతురు పెళ్లికి ఎదిగి ఉండడంతో తన భర్త ఐదు సంవత్సరాల క్రితం వేరొక ఆవిడను పెళ్లి చేసుకుని వెళ్లిపోవడంతో అప్పటినుండి వెంకటమ్మ తన పిల్లలతో కలిసి ఉంటుంది అప్పటినుండి తన భర్త తనను వదిలేసారని బాధతో ఉంటూనే శనివారం రేగొండ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్తానని కుమారులతో చెప్పి వెళ్ళగా మధ్యాహ్నం ఫోన్ చేస్తే హాస్పిటల్లో ఉన్నానని చెప్పడంతో సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆదివారం వెంకటమ్మ పెద్దకొడుకు స్వామి మధ్యాహ్నం గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంకటమ్మ ఫోన్ లొకేషన్ కనిపెట్టగా శాయంపేట మండలం మాందారి పేట గుట్టల్లో లొకేషన్ కనిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఒక ఆడ వ్యక్తి పడుకొని ఉండడం గమనించి వెళ్లి చూసేసరికి పురుగుల మందు తాగి అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు వెంకటమ్మ కొడుకు స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.



## పాపిరెడ్డి కాలనీలో రవి యాదవ్ మన బస్తీ బాట

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 19 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సురభి కాలనీ, రాజీవ్ గృహకల్ప పాపిరెడ్డినగర్ లో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ "మన బస్తీ బాట" కార్యక్రమం 13వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపిరెడ్డి, సురభి, రాజీవ్ గ్రాహకల్ప పరిధిలో ప్రజలు నీటి సమస్యను ఎదురుకొంటున్నారని, నీటి సరఫరా సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీటిలో మురుగు నీరు కలుస్తుందని అన్నారు. సురభి కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన డ్రెయినేజ్లో చిన్న సైజ్ పైపులు వేయటంతో డ్రైనేజి సాఫీగా సాగడం లేదని, కాగా పెద్ద సైజు పైప్ లైన్ వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, కొండకల్ శ్రీనివాస్, గడ్డ మహేష్, ఆర్.జమ్మయ్య, గంగాధర్ గౌడ్, అనిల్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, రాజు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, వడ్డె శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, జంగయ్య, కె రాజు చారి, రమేష్, వెంకట్ యాదవ్, ప్రేమ్, అనిల్ యాదవ్, సతీష్ గౌడ్, మున్నా, శ్రీకాంత్ రెడ్డి, శివాజీ, వెంకట్, కృష్ణ, అల్లం, ఐలు మల్లయ్య, నర్సింహా, బాల్ రాజ్, రజాక్, శశికళ, రమా దేవి, స్వరూప, పద్మ, దివ్య, నిరూప, నాగమణి, గుంజ నాగమణి, మాలతి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజలందరికీ ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.